సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

---

**తేదీ: 14/10/2019**

# సిండికేట్ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా జరిమానా విధింపు

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా జారీ చేసిన (i) మోసాల వర్గీకరణ మరియు నివేదన మరియు (ii) గృహ నిర్మాణ రంగం: వినూత్న గృహ రుణ ఉత్పత్తులు - గృహ రుణాల ముందస్తు పంపిణీపై జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న కారణంగా, **సిండికేట్ బ్యాంకు పై** అక్టోబర్ 14, 2019 నాటి ఆదేశం **ద్వారా** భారతీయ రిజర్వు బ్యాంకు, ₹75 లక్షల జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4)(i), సెక్షన్ 51(1)తో కలిపి, సెక్షన్ 47A(1)(c)లో ఆర్.బి.ఐ కి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అనుపాలన ఉల్లంఘన కొరకు విధించడం జరిగింది.

ఈ చర్య, నియంత్రణ అనుపాలన లోపాల పై చేపట్టిన చర్య మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉంటుందని ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం**

బ్యాంకు సమర్పించిన రిటర్న్ లో భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా జారీ చేసిన మోసాల వర్గీకరణ మరియు నివేదన మరియు గృహ రుణాల పంపిణీపై జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో బ్యాంకు విఫలమైనట్లుగా వెల్లడైంది. కనుగొన్న సమచారం ఆధారంగా, ఆర్.బి.ఐ జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న ఆరోపణల పై, జరిమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నోటీసు జారీ చేయబడింది. బ్యాంకు ఇచ్చిన లిఖిత సమాధానం మరియు వ్యక్తిగత విచారణ లో బ్యాంకు ఇచ్చిన నివేదనలను పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరిమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**(యోగేష్ దయాళ్)**

**పత్రికా ప్రకటన: 2019-2020/941** చీఫ్ జనరల్ మేనేజర్